## బాపట్ల జిల్లాను పర్యాటక

# ప్రాంతంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



**బాపట్ల – నవభుమి :** చారిత్రాత్మక సంపదను భద్రం చేస్తూ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. పర్యాటకశాఖ రాష్ట్ర ఉన్నతాధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.కాకతీయులనాటి దేవాలయాలు,చోళులు నాటి దేవస్థానాలను వారసత్వ సంపదగా బాపట్ల జిల్లాలో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.చారిత్రాత్మకమైన దేవస్థానాలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు.బాపట్ల సూర్యలంక బీచ్‌కి రెండు లక్షల మంది పర్యాటకులు ఒకే రోజు వస్తుంటారన్నారు.బీచ్‌ని అభివృద్ధి చేస్తే పర్యాటకల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు.దుస్తులు మార్చుకోవడానికి,మరుగుదొడ్లు,స్నానపు గదులు, తాగునీటి సౌకర్యం కల్పిస్తే మరింత ప్రయోజనం ఉంటుందన్నారు.బీచ్‌లో హెచ్‌పివి పైప్ ఏర్పాటుతో పర్యాటకులు సురక్షితంగా సముద్రంలో మునగడానికి వీలుగా ఉంటుందన్నారు.ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు పంపాలన్నారు.1,650 కొబ్బరి మొక్కలు నాటడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.చిన్నగంజాం మండలంలో కాకతీయుల నాటి మోటుపల్లి బీచ్ వద్దనే వీరభద్ర స్వామి ఆలయం ఉందని కలెక్టర్ చెప్పారు.ఆనాటి అభయ శాసనం ఆలయం వద్దని ఉందని వివరించారు.2000 సంవత్సరాల క్రితం నాటి బుద్ధ స్తూపం భట్టిప్రోలు మండలంలో ఉందన్నారు.వేటపాలెం మండలంలో సుమారు 200 సంవత్సరాల నాటి సారస్వతం గ్రంథాలయం ఉందన్నారు. మహాత్మా గాంధీ ఇక్కడకు వచ్చి పరిశీలించినట్లు వివరించారు.బాపట్ల పట్టణంలో వెయ్యేల క్రితం చోళులు నిర్మించిన ఆనాటి బావున్నారాయన స్వామి దేవాలయం ప్రాచుర్యంలో ఉందన్నారు.అలాగే అద్దంకి పట్టణంలో బాగ్లాముఖి దేవి శక్తిపీఠం సింగరకొండ దేవస్థానంలో ఉందని చెప్పారు. బాపట్ల మండలం పేరిల్లి గ్రామంలో పర్యాటకులు బోట్లతో షికారు చేయడానికి సౌలభ్యం ఉందన్నారు.పర్యాటక శాఖ ద్వారా నిధులు కేటాయించి వీటిని అభివృద్ధి చేస్తే బాపట్ల జిల్లా పర్యాటక ప్రాంతంగా మారనుందని తెలిపారు.వీటిని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.నిధుల కేంద్రానికి నివేదిక పంపాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో పర్యాటక శాఖ ఆపరేషన్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పద్మావతి,శివషరమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూములు

# ఆక్రమిస్తే చర్యలు

**తంబళ్లపల్లె, –నవభుమి :** దేవాలయా లకు చెందిన భూములను ఆక్రమిస్తే కఠిన చర్య లు తీసుకుంటామని జిల్లా దేవదాయశాఖ అధికా రి సి.విశ్వనాథన హెచ్చరించారు. మంగళవారం జుంజురపెంటలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో ఆయన మాట్లాడుతూ...దేవాలయ భూముల ఆక్రమణదారులకు చట్ట ప్రకారం నోటీసులిచ్చి నిబంధనల మేరకు తొలగిస్తామన్నారు. కొన్ని చోట్ల దేవాలయ భూములకు కౌలు చెల్లించకుం డా అనుభవిస్తున్నారని అటువంటి రైతులు వెం టనే కౌలు చెల్లించి మండల ఎండోమెంట్ అధికా రుల నుంచి రసీదులు పొందాలని సూచించారు. కాగా, తంబళ్లపల్లె మండలంలో గత నెల 6వ తేదీ నుంచి 19 గ్రామాలలో నిర్వహించిన రెవె న్యూ సదస్సులు మంగళవారంతో ముగిసాయి. ఈ సదస్సులో ప్రజలు, రైతుల నుంచి 7 విన తు లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమం లో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జోగేం ద్ర, డీటీ రవినాయక్, ఎఫ్‌బీవో రామరాజు, దేవ దాయ శాఖ రికార్డు అసిస్టెంట్ కొండకిట్ట, రెవె న్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






నవభూమి
జిల్లా అనుబంధం
09 జనవరి,2025 గురువారం|పేజీలు:8
www.epaper.navabhoomi.in


## పిఎంఏవై 2.0 పథకం కింద

# కేంద్ర ప్రభుత్వం సాయం

### జిల్లా కలెక్టర్ వెంకట మురళి



**బాపట్ల –నవభుమి :** జిల్లాలో అర్హులైన నిరుపేదలందరూ పిఎం ఏ వై 2.0 పథకం క్రింద ఇల్లు నిర్మించుకోడానికి కేంద్ర ప్రభుత్వం రూ.2.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.విజన్ బాపట్ల–2047 అమలు ప్రణాళికపై 14 శాఖల అధికారులతో బుధవారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమీక్ష నిర్వహించారు.బాపట్ల జిల్లా యుడిఐ పరిధిలో ఉన్నందున అర్హులైన నిరుపేదలందరికీ పిఎం ఏవై 2.0 పథకం వర్తిస్తుందని కలెక్టర్ చెప్పారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తృతమైన అవగాహన కల్పించాలన్నారు. సచివాలయాల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించిందన్నారు. రూ.2.5లక్షల ఆర్థిక సహాయం చేస్తుందన్నారు.సచివాలయాలలో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.ఇంజినీరింగ్ అసిస్టెంట్ లాగిన్‌లో వారి వివరాలు పంపాలన్నారు.రాష్ట్రంలో ఒక లక్ష గృహాల గృహ ప్రవేశాల కార్యక్రమం సందర్భంగా జిల్లాలో గృహాల ప్రస్తుత పరిస్థితిపై కలెక్టర్ ఆరా తీశారు.గృహాలు పూర్తికాని చోట లక్ష్యాలను పూర్తి చేసేలా మండల ప్రత్యేక అధికారులు,మండల స్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఉద్యాన రంగం ద్వారా జిల్లాలో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రజలకు ఉపాధి కల్పించాలన్నారు.జిల్లాలో ఇసుక రీచ్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలన్నారు.ఐవిఆర్ఎస్ ద్వారా ఇసుక కొనుగోలుదారులు అసంతృప్తి వ్యక్తపరుస్తున్నారన్నారు. ఇసుక టెండర్లు పొందిన వారు ఇసుకను సరైన ధరకు విక్రయిస్తున్నారా లేదా అధికారులు పర్యవేక్షించాలన్నారు.రాత్రిపూట యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుపుతున్నరని,వాటిని నియంత్రించాలని సూచించారు.అటవీ శాఖ ద్వారా 4.13 లక్షల మొక్కలను నాటించి జిల్లాను పచ్చగా తీర్చిదిద్దాలన్నారు.బీచ్ల వద్ద 200 హెక్టార్లలో మడ మొక్కలను నాటి సుందరీకరించాలన్నారు.నాగార్జునసాగర్,ప్రకాశం బ్యారేజీలోని నీటి నిల్వలపై ఆరా తీశారు.నీటి సరఫరా విషయమై అధికారులను అడిగి తెలుసుకున్నారు.రబీ సీజన్లో లాభదాయకమైన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని ఉద్యాన శాఖ అధికారిని ఆదేశించారు.వెదుళ్ళపల్లిలో ఏర్పాటుచేసిన తేనె తయారీ పరిశ్రమ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డిఆర్‌డిఏ, బిసి,ఎస్సీ సంక్షేమ శాఖలు,ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో లంక గ్రామాల్లో కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్నారు. కారం,పసుపు పొడులు,అరటిపండు చిప్స్,కూరగాయలతో పచ్చళ్ళు తయారు చేయించి ఆ గ్రామాలలోని వారికి ఉపాధి కల్పించాలన్నారు. జిల్లాలోని అన్నా క్యాంటీన్లు సరైన సమయానికి తీయడం లేదనే ఫిర్యాదులు వస్తున్నాయన్నారు.పారిశుద్ధ్య సరిగా లేదని ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు.ఆ ఫిర్యాదులపై స్పందించారా,సమస్యను పరిష్కరించారా లేదా అని రేపల్లె బాపట్ల చీరాల అద్దంకి మున్సిపల్ కమిషనర్లను నిలదీశారు.ఈ సమావేశంలో సిపిఓ అధికారి శ్రీనివాస్,14 శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో ఐటిమంత్రి నారా లోకేష్ బాబుకు

# ఘన స్వాగతం పలుకుదాం



# కోళ్లకు వైరస్ వ్యాధి విజృంభిస్తుంది.. యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలి

**పాడి రైతులు పశువులకు సమయానికి వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి**

**పోతునూరు గ్రామీణ పశువైద్య శాఖ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సోడి శ్రీరాములు దొర వెల్లడి**





**దెందులూరు.జనవరి 8 నవభూమి** దెందులూరు మండలంలోని పోతునూరు తో పాటు శివారు గ్రామాల పాడి మరియు కోళ్ల రైతులందరూ తమ కోళ్లకు వైరస్ వ్యాధి వస్తుంది జాగ్రత్తలు తీసుకోవాలి కొల్లేరు పక్షులు వల్ల కాళ్లకు సైతం వైరస్ వ్యాధి చోకినట్టు తెలుస్తుంది అని పోతునూరు గ్రామీణ పశువైద్యశాల వెటర్నరీ ఆఫీసర్ సోడి శ్రీరాములు దొర అన్నారు. పాడి పశువులు. చలికాలంలో దొమ్మవ్యాధి గాలి కుంటి వ్యాధి బారిన పడకుండా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో అందించే ఉచిత టీకాలను పశువులకు తప్పనిసరిగా రైతులు వాటికి టీకాలను వేయించాలని పోతునూరు గ్రామీణ పశువైద్య శాఖ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సోడి శ్రీరాములు దొర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చలికాలం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పశువులను చలిలో ఉంచకుండా పాకలో పశువులను ఉంచాలన్నారు. పశువులను కట్టేసే ప్రదేశంలో బురద మురుగు నిలువ లేకుండా ఎప్పటికప్పుడు పొడి ప్రదేశంలో పశువులను మారుస్తూ ఉండాలని పశువుల దూడలకు మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా నటన నివారణ మందులు వేయించాలని. కోళ్లకు సైతం బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ శ్రీరాముల దొర తెలిపారు.

# కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లూస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు

**దెందులూరు. జనవరి 8 నవభూమి** దెందులూరు మండలం కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న భవిత స్కూల్లో లూస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలను కొవ్వలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శర్మ. సుధారాణి, విజయ కుమారి.భవిత స్కూల్ ఆఫ్ ఉపాధ్యాయులు శ్రీదేవి, హేమలత ఆధ్వర్యంలో లూస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆమె ప్రత్యేక అవసరాలు కలిగిన వారికి చేసిన సేవలను కొనియాడారు






## పుట్టపర్తిలో ఐటి మంత్రి నారా లోకేష్ బాబుకు

# ఘన స్వాగతం పలుకుదాం

- పుట్టపర్తి నియోజవర్గ కూటమి నాయకులకు కార్యకర్తలకు మాజీ మంత్రి పల్లె పిలుపు
- ప్రజలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

**అనంతపురం జనవరి 08 నవభూమి** రాష్ట్ర విద్యాశాఖ ,ఐటి శాఖ మంత్రినారా లోకేష్ బాబు పర్యటనను (రేపు) గురువారం సాయంత్రం4:00 గంటలకు పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ కు విచ్చేస్తున్న సందర్భంగా ఘన స్వాగతం పలకడానికి పుట్టపర్తి నియోజవర్గ ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి ఎయిర్ పోర్ట్ నుంచి రోడ్డు మార్గాన కొత్తచెరువు, ధర్మవరం మీదుగా అనంతపురంలో జరిగే నందమూరి బాలకృష్ణ నటించిన చిత్రం "డాకు మహారాజ్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్" లో ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ,కొత్త చెరువు మీదుగా రాష్ట్ర మంత్రి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ కిశోరం నారా లోకేష్ బాబు రోడ్డు మార్గాన అనంతపురం కు వెళ్తున్న సమయంలో టీడీపీ, బిజెపి, జన సేన కుటుంబ సభ్యులు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని వారు కోరారు.అదేవిధంగా ఈవెంట్ కు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు అతిరథ మహారథులు ఈ సినిమా ఈవెంట్ లో పాల్గొంటారు. కావున తెలుగుదేశం పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు ,కార్యకర్తలు , మహిళలు నారా లోకేష్ బాబు కి కొత్తచెరువు మండలం సర్కిల్ నందు ఘనంగా స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు.



## అట్టహాసంగా డాకూ మహారాజ్

# ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఏర్పాట్లు

- ఉదయం నుంచి ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- చిత్రయూనిట్, అభిమాన సంఘాల రాకతో సందడి వాతావరణం
- నేను కూడా బాలక్రిష్ణ అభిమానినే.. ఫస్ట్ డే ఫస్ట్ షో చూసేవాణ్ణి
- ఈవెంట్ కు వచ్చే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో సహకరించాలని విజ్ఞప్తి

**అనంతపురం జనవరి 08 నవభూమి** సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణ నటించిన డాకూ మహారాజ్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు అనంతపురం నగరంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. నగరంలో శ్రీనగర్ కాలనీలో అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో ఈ ఈవెంట్ గురువారం సాయంత్రం జరగనుంది. ఈ కార్యక్రమంలో హీరో బాలక్రిష్ణతో పాటు ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేష్, హీరోయిన్లు, ఇతర సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ శాఖతో పాటు ఇతర విభాగాల వారు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. చిత్ర యునిట్ ఈవెంట్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. అర్బన్ నియోజకవర్గంలో ఈవెంట్ జరుగుతుండటంతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ఈవెంట్ ను గ్రాండ్ సక్సెస్ చేయాలన్న ఉద్దేశ్యంతో క్యాడర్‌ను మొత్తం అప్రమత్తం చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయన పలు సార్లు మైదానాన్ని పరిశీలించారు. వీఐపీ గ్యాలరీలు, తారలు, ప్రజాప్రతినిధులు ఎంట్రీ అయ్యే మార్గాలను ఆయన పరిశీలించారు. అలాగే అభిమానుల కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలను కూడా చూశారు. జిల్లా ఎస్పీ జగదీష్ తో ఈవెంట్ కు సంబంధించి పలు అంశాల గురించి చర్చించారు. మరోవైపు చిత్ర యూనిట్, అభిమాన సంఘాల వారు పెద్ద ఎత్తున రావడం సందడి మొదలైంది. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు జిరాయతి గౌస్ మోద్దిన్, ఎన్ బికె హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జగన్, ఇతర టీడీపీ నాయకులంతా ఈవెంట్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో జరుగుతున్న ఈవెంట్ కావడంతో తాము ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు చెప్పారు. నేను కూడా మొదటి నుంచి బాలక్రిష్ణ అభిమానని.. ఏ సినిమా అయిన మొదటి నుంచే మొదటి షోనే చూడాల్సిందేనన్నారు. ఇప్పుడు అలాంటి నాయకుడి సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ మా నియోజకవర్గంలో జరగడం సంతోషంగా ఉందన్నారు. ఈవెంట్ కు మంత్రి నారా లోకేష్‌తో పాటు తరాలంతా వస్తున్న నేపథ్యంలో తగిన భద్రతా ఏర్పాట్లు చేశారన్నారు. అయితే అభిమానులు, కార్యకర్తలు స్వీయ నియంత్రణ పాటించాలన్నారు. ముఖ్యంగా పాస్ ఉంటేనే ఇక్కడ అనుమతి ఉంటుందన్నారు. ఎవరూ తోపులాటలు కానీ లేదా ఇతర హడావుడి చేయవద్దన్నారు. ఇటీవల జరిగిన కొన్ని ఈవెంట్స్‌లో జరిగిన పరిణామాలు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. అభిమానులు స్వీయ నియంత్రణ పాటించాలని.. క్రమ శిక్షణతో ఈవెంట్‌ను సక్సెస్ చేసి అనంతపురంకి మంచి తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు.





# చల్ల చింతలపూడిలో కేజీఎఫ్ సినీ హీరో రాఖీ బాయ్ ఘనంగా జన్మదిన వేడుకలు




**దెందులూరు జనవరి 8 నవభూమి** ప్రముఖ సినీ హీరో. కేజీఎఫ్ సినిమాతో పాటు పలు సినిమాలు చేసిన రాఖీ భాయ్ జన్మదిన వేడుకలు దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగాయి. సినీ హీరో రాఖీ భాయ్ అభిమాన సంఘం నాయకులు వేమన శ్రీరాం గౌడ్. ప్రవీణ్. చిన్నా, పవన్, పవన్ రాజు, నివాస్, మురళీ ,మణీకంత, ప్రదీప్, మణీ కిరణ్ పలువురు రాఖీ బాయ్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో రాఖీ బాయ్ జన్మదినం సందర్భంగా పుట్టినరోజు కేక్ కట్ చేసి రాఖీ బాయ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గోపన్నపాలెంలో అథ్లెటిక్స్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పై జాతీయ స్థాయి సెమినార్

**దెందులూరు జనవరి 8 నవభూమి** ప్రభుత్వ వ్యాయామ కళాశాల గోపన్నపాలెం నందు " అథ్లెటిక్స్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ మీద జరిగిన మూడు రోజుల జాతీయ స్థాయి వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని దెందులూరు మండలం గోపన్నపాలెంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామం విద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నతానియల్ తెలిపారు. ఈ వర్క్ షాప్ నకు రిసోర్స్ పర్సన్స్ గా చీఫ్ కోచ్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డాక్టర్ వినాయక ప్రసాద్ ప్రిన్సిపల్ ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సూరంపాలెం డాక్టర్ ఎస్ సర్బోజి మరియు అసిస్టెంట్ డైరెక్టర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ సిబిఐటి హైదరాబాద్ డాక్టర్ రాజు . ఉపన్యాచకులుగా విచ్చేసి కళాశాల విద్యార్థులకు అథ్లెటిక్స్ లో ఉన్న మెలకువలను తెలియజేసినారు ఈరోజు జరిగిన ముగింపు ముగింపు సభలో సాతులు రాజు కి ఘనంగా కళాశాల తరఫున సన్మానించడం జరిగినది ఈ కార్యక్రమమునకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతాన్యుల అధ్యక్షత వహించగా కన్వీనర్గా డాక్టర్ రత్నబాబు లెక్చరర్ని ఫిజికల్ ఎడ్యుకేషన్ వ్యవహరించారు ఈ కార్యక్రమనకు కళాశాల లెక్చరర్ డాక్టర్ దిలీప్ సంఘ నాటిచ్చింగ్ స్టాఫ్ విద్యార్థులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేశారు







## వర్షాలు సకాలంలో కురవక మా రైతులు

# సర్వం నష్టపోయారు

- ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండలాల్ని కూడా కరవు మండలాల జాబితాలో చేర్చాలని మనవి
- వేరుసెనగ, కంది, టమోటా, పప్పుశెనగ అన్ని పంటలకు నష్టం వాటిల్లింది
- మీరు ఆదుకోకపోతే.. రైతులు చాలా ఇబ్బందులు పడుతారు
- కేంద్ర కరవు బృందానికి ఎమ్మెల్యే పరిటాల సునీత విజ్ఞప్తి







**అనంతపురం జనవరి 08 నవభూమి** వర్షాలు సకాలంలో కురవక మా ప్రాంతంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని.. వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కేంద్ర కరవు బృందానికి విజ్ఞప్తి చేశారు. రాప్తాడు గ్రామ పరిధిలో బుధవారం సాయంత్రం ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం సభ్యులు అండర్ సెక్రెటరీ (ఐ.ఎఫ్.డి), %ణ/నా%రూరల్ డెవలప్మెంట్ జయంతి కనోజియా, హైదరాబాద్ డీటీఈ ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా.కె.పొన్నుసామి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తదితరలు పర్యటించారు. ముందుగా రైతు కొండప్ప పొలంలో కరవు పరిస్థితిని పరిశీలించి.. జరిగిన పంట నష్టం గురించి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే సునీత అన్ని అంశాలను వివరించే ప్రయత్నం చేశారు. సీపీఐ నాయకులు కూడా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ జిల్లాలో ప్రధాన పంట అయిన వేరుశెనగకు తీవ్ర వర్షాభావం వలన నష్టం వాటిల్లిందన్నారు. కీలకమైన సమయంలో 58రోజుల పాటు వర్షాలు రాలేదన్నారు. ఆ తర్వాత వర్షాలు వచ్చి పంట పచ్చగా మారినా లోపల విత్తనం లేకుండా పోయింది. కందిపంట కీలక దశలో ఉన్న సమయంలో వర్షాలు ఎక్కువై తెగుళ్లు వ్యాపించి రైతులు తీవ్రంగా నష్టయారన్నారు. పప్పుశెనగ, టమోటా పంటది కూడా దాదాపు ఇదే పరిస్థితి అన్నారు. వర్షాల ఆధారంగా కరవు ప్రాంతాలు చూడవద్దని.. కీలకమైన సమయంలో వర్షాలు లేక పంటలు కోల్పోయారన్నారు. మరోవైపు ఆత్మకూరు, చెన్నేకొత్తపల్లి మండలాల్లో పంట నష్టం తీవ్రంగా ఉందని.. కానీ వాటిని కరవు మండలాలుగా ప్రకటించలేదన్నారు. వీటిని కరవు మండలాల జాబితాలో చేర్చాలన్నారు. మరోవైపు పీఏబిఆర్ ద్వారా రాప్తాడు, ధర్మవరం ప్రాంతాలకు సరిగా నీరందడం లేదన్నారు. వర్షాలు బాగా వచ్చి రిజర్వాయర్ లో నీరు ఉన్నా.. తమ ప్రాంతాల్లోని చెరువులకు నీరందించలేదన్నారు. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గానికి ప్రతి సారి అన్యాయం జరుగుతోందన్నారు. జిల్లా కలెక్టర్ ఈసారైనా తమ ప్రాంతానికి పూర్తి స్థాయిలో నీరు వచ్చేలా చూడాలన్నారు. 2టీఎంసీలు అదనంగా నీరు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు అనంతపురం జిల్లా వంటి ప్రాంతంలో 20ఎకరాలు ఉన్నా.. ఆ రైతును ధనిక రైతుగా చూడలేమన్నారు. పైగా వారికొచ్చే నష్టం ఎక్కువగా ఉంటుందన్నారు. అందుకే ఈ ప్రాంతంలో 10ఎకరాలు ఉన్న రైతులకు కూడా డ్రిప్, స్ప్రింక్లర్లు 90శాతం సబ్సిడీతో ఇవ్వాలని ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేశారు. మరోవైపు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, రైతులు చెప్పిన అంశాలను సెంట్రల్ టీంకు వివరించామని..వారు కూడా పరిస్థితిని ప్రత్యక్షంగా చూశారన్నారు. రైతులను తగిన సాయం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి చేసిన అంశం మీద కలెక్టర్ మాట్లాడుతూ పీఏబిఆర్ నీటి ప్రవాహం తగ్గిన విషయంలో వెంటనే వెళ్లి పరిశీలించాలని ఆర్డీఓ కేశవనాయుడుని ఆదేశించారు. కలెక్టర్ సూచన మేరకు ఆర్డీఓ కేశవ నాయుడు గోళ్లపల్లి సమీపంలోని పీఏబిఆర్ కాల్వలో ప్రవాహన్ని పరిశీలించారు. నీరు ఎంత మేర వస్తోంది.. ఎందుకు ప్రవాహం తగ్గిందన్న అంశాల గురించి కలెక్టర్ కు వివరించనున్నట్టు ఆయన తెలిపారు.

## జల వనరుల సంరక్షణ బలోపేతానికి

# రూ.9.28 కోట్ల నిధులు అత్యవసరం



**బాపట్ల - నవభూమి :** జల వనరుల సంరక్షణ,పంట కాల్వలు,చెరువుల గట్ల బలోపేతానికి రూ.9.28 కోట్ల నిధులు అత్యవసరంగా కావాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సాధికారత సంస్థ మేనేజింగ్ డ్కెరెక్టర్ ఆర్ పి. సిసోడియా అమరావతి నుంచి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు.సెప్టెంబర్ నెలలో బాపట్ల జిల్లాలో వరద విపత్తు నిర్వహణపై జిల్లా కలెక్టర్తో ఆయన మాట్లాడారు.విపత్తు సమయంలో ఎదుర్కొన్న అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.కృష్ణానది వరద విపత్తును సమర్థంగా ఎదుర్కొన్నామని,బాపట్ల జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో నిస్వార్థంగా పనిచేసిందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి సిసోడియాకు వివరించారు. ఆగస్టు నెలలో రూ.రెండు కోట్ల నిధులు,సెప్టెంబర్ మాసంలో మరో రూ.ఐదు కోట్ల నిధులు బాపట్ల జిల్లాకు విడుదల అయ్యాయన్నారు.కృష్ణానది వరద విపత్తుతో జిల్లాలో వేలాదిమంది నిరాశ్రయుల్కెన వారికి ఆశ్రయం కల్పించి,యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టామన్నారు. రూ.6.31 కోట్ల నిధులు ఖర్చు అయ్యాయని తెలిపారు.మిగిలిన రూ.69 లక్షలు ప్రభుత్వానికి పంపుతామన్నారు.దెబ్బతిన్న గృహాలు,పంటలకు నష్టం వాటిల్లిన వారందరికీ రూ.45 కోట్లను ప్రభుత్వమే నేరుగా పంపిణీ చేసిందన్నారు.ఎలాంటి బకాయిలు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. వరద విపత్తు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనుమతుల మేరకు కాల్వల గట్లు,చెరువు కట్టల బలోపేతానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అత్యవసరం పరిస్థితుల నేపథ్యంలో పనులు చేపట్టడానికి సీఎం అనుమతుల మేరకు అధికారికంగా మంజూరు చేశామన్నారు.వాటికి తక్షణమే నిధులు ఇవ్వాలని కోరారు.కరకట్టల పునరుద్ధరణ ఎంతో అవసరమని వివరించారు.స్పందించిన ఎండి సిసోడియ తక్షణమే నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ,నివారణ అధికారి మాధవ నాయుడు,జె.జెనమ్మ,అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలు అందరూ చక్కగా చదువుకోవాలి





**అల్లవరం (నవభూమి)** అల్లవరం మండలం, సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ నందు మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ శ్రీమతి పుణ్యమంతుల రజిని ఆధ్వర్యంలో ఫౌండేషన్ సభ్యులు విద్యార్థినీలకు బాలికల సంరక్షణ మరియు చదువు దాని ప్రాధాన్యత పై మోటివేషన్ క్లాస్ తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్ పర్సన్ రజనీ మాట్లాడుతూ ఈనాటి సమాజంలో ప్రతి ఆడపిల్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల మాట వింటూ చక్కగా చదువుకోవాలని, కేవలం చదువు ఒకటే మనకు సమాజం గౌరవాన్ని, ఉన్నత స్థాయిని తెచ్చిపెడుతుందని హితవు పలికారు. బాలిక సంరక్షణ పై విద్యార్థినీలకు తగు జాగ్రత్తలు చెప్పారుఈ కార్యక్రమంలోప్రిన్సిపాల్ యస్. కిరణ్మయి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరమ్మ, ఉపాధ్యాయినీలు, ఎస్ఎంసి సభ్యులు జంగా శ్రీను, ఫౌండేషన్ సభ్యులు విప్పర్తి లక్ష్మీ సరస్వతి, గుర్రాల సుజాత, గోడ భాగ్యలక్ష్మి, గోడ రమాదేవి మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించండి

### అధికారులకు సూచించిన జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం జనవరి 08 నవభూమి** అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములోని ప్రధాన సమావేశ భవనం లో అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన మొదటి (ప్రణాళిక ,ఆర్థిక) స్థాయి సంఘ, రెండవ (గ్రామీణాభివృద్ధి స్థాయి సంఘం) స్థాయి సంఘ, నాలగవ (విద్యా, వైద్యం) స్థాయి , ఏడవ (పనులు) స్థాయి సంఘముల సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు ప్రగతి నివేదికలు వారి శాఖ ద్వారా జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలను స్థాయీ సంఘ సభ్యులకు వివరించారు, అనంతరం స్థాయీ సంఘ సభ్యులు వారి సంబంధిత ప్రాదేశిక నియోజక వర్గం నందు గల సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా వెంటనే వాటిని పరిష్కరించవలసినదిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగినది. అదే విధంగా జిల్లా పరిషత్ అదనపు సమావేశ భవనంలోసంబంధిత అధ్యక్షుల వారి అధ్యక్షతన 3వ (వ్యవసాయము) స్థాయి సంఘ, 6వ (సాంఘిక సంక్షేమం) స్థాయి సంఘ మరియు 5వ స్థాయి సంఘం (స్త్రీ సంక్షేమం) సమావేశములు నిర్వహించడం జరిగినది. ఈ సమావేశాలలో పుట్టపర్తి శాసన సభ సభ్యులు, అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రామ చంద్రా రెడ్డి , ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య సంబంధిత స్థాయీ సంఘాలలోని జెడ్.పి.టి.సి.సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో పర్యటించిన

# ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం

- ఖరీఫ్ 2024 కరువు పరిస్థితిపై సమగ్ర వివరాలను ఆరా తీసిన ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం
- కరువు, పంట నష్టం పరిస్థితులను పరిపూర్ణంగా వివరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- జిల్లాలో ఖరీఫ్ - 2024 కరువు పరిస్థితులకు సంబంధించి
- మొత్తం రూ.112.05 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలి : జిల్లా కలెక్టర్

**అనంతపురం, బ్యూరో జనవరి 08 : నవభూమి** జిల్లాలో ఖరీఫ్ - 2024 కరువు పరిస్థితులకు సంబంధించి మొత్తం రూ.112.05 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాలని జిల్లా కలెక్టర్డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్,తెలిపారు. అనంతపురం మండలం మన్నీల గ్రామంలో బుధవారం ఇంటర్ మినిస్ట్రియల్ సెంట్రల్ టీం సభ్యులు అండర్ సెక్రెటరీ (ఐ.ఎఫ్.డి), %ఐ/ా% రూరల్ డెవలప్మెంట్ జయంతి కనోజియా, హైదరాబాద్ %ణ్వ%.ఆఫ్ ఆయిల్ సీడ్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ డా.కె.పొన్నుసామితో కూడిన బృందం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, తదితరులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఇందులో ముందుగా మన్నీల గ్రామానికి చేరుకున్న కేంద్ర కరువు బృందానికి జిల్లా కలెక్టర్ స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో ఖరీఫ్ - 2024 కరువు పరిస్థితులపై ఏర్పాటుచేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను బృందం పరిశీలించింది. కరువు పరిస్థితిపై సమగ్ర వివరాలను ఆరా తీయగా, వారికి జిల్లాలో నెలకొన్న కరువు, పంట నష్టం పరిస్థితులను పరిపూర్ణంగా జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు కూడా వారి శాఖల పరిధిలో జరిగిన పంట నష్టం మరియు ఇతర నష్టాల వివరాలు బృందానికి వివరించారు.అనంతరం మన్నీల గ్రామానికి చెందిన రైతు వన్నప్ప పొలంలో పాడైపోయిన ఆముదం పంటను కేంద్ర కరువు బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రైతుతో బృందం సభ్యులు మాట్లాడుతూ ఎన్నిఎకరాల్లో పంట సాగు చేశారు, ఎంత నష్టం జరిగింది, పొలం పక్కన రైతులు ఏ పంటలు సాగు చేశారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు వన్నప్ప మాట్లాడుతూ, తాను 4.36 ఎకరాలలో ఆముదం పంట సాగు చేశానని, ఎకరానికి 10 నుంచి 12 వేల రూపాయలు ఖర్చు అయిందని, అంతకుముందు వచ్చిన వర్షం వల్ల జూన్ లో పంట సాగు చేయగా, అనంతరం వర్షాభావంతో పంట పాడైపోయిందని, 500 అడుగుల లోతుకు ఇక్కడ బోరు వేసుకున్నా నీరు పడలేదని, ప్రభుత్వ సాయం కొరకు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, పంట నష్టం సంబంధించిన వివరాలు ప్రభుత్వానికి పంపించడం జరిగిందన్నారు. అనంతరం రైతులతో కేంద్ర బృందం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ, పశుసంవర్ధక, గ్రామీణ, పట్టణ నీటి సరఫరా, డ్వామా శాఖల అధికారులు వారి శాఖల పరిధిలో జరిగిన పంట నష్టాలు, ఇతర నష్టాల వివరాలు గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ - 2024 కరువు పరిస్థితులను వివరించారు. జిల్లాలో వ్యవసాయ, పశుసంవర్ధక, పట్టణ, గ్రామీణ నీటి సరఫరా, డ్వామా శాఖల పరిధిలో మొత్తం 112.05 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరారు. అందులో వ్యవసాయ శాఖ కింద 10.93 కోట్ల రూపాయలు, పశుసంవర్ధక శాఖ కింద 12.15 కోట్ల రూపాయలు, గ్రామీణ నీటి సరఫరా కింద 6.73 కోట్ల రూపాయలు, పట్టణ నీటి సరఫరా కింద 3.35 కోట్ల రూపాయలు, డ్వామా పరిధిలో 78.89 కోట్ల రూపాయలు వెరసి మొత్తం 112.05 కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని జిల్లాకు అందించాలన్నారు. కేంద్ర కరువు బృందానికి జిల్లాలోని క్షేత్రస్థాయిలో జరిగిన పంట నష్టాలు, ఇతర నష్టాల వివరాలను పూర్తిస్థాయిలో ఆయా శాఖల అధికారులు వివరించారని తెలిపారు. అంతేకాకుండా రైతులతో కూడా ముఖాముఖిగా మాట్లాడి వాస్తవ పరిస్థితులను కేంద్ర కరువు బృందం తెలుసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కరువు పరిస్థితులు ఎదురైనప్పుడు జిల్లాకు ఉపాధి హామీ పథకం కింద పని రోజులు పెంచేలా తమ నివేదికలో పొందుపరుస్తామని, గ్రామీణ, పట్టణ నీటి సరఫరాలకు సంబంధించి చెల్లించాల్సిన మొత్తాలను, నీటి సంరక్షణ పనులకు అధిక నిధులు కేటాయించేలా తమ నివేదికలో పొందుపరుస్తామని కేంద్ర బృందం తెలియజేసిందని తెలిపారు. తద్వారా జిల్లాకు మరింత మేలు కలుగుతుందని తాను ఆశిస్తున్నానని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో కందుకూరు గ్రామానికి చెందిన రైతు మల్లికార్జున మాట్లాడుత జిల్లాలో వరుసగా కరువు వచ్చిందని, ప్రతి సంవత్సరం పంటలను నష్టపోతున్నామని, మార్కెట్ సౌకర్యం, మద్దతు ధర పంటలకు కల్పించాలని కోరారు. డ్రిప్పు, స్ప్రింక్లర్లను 90 శాతం సబ్సిడీతో రైతులకు అందించాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలవల ద్వారా సాగునీరు అందజేయాలని, టమోటా ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలని, ఉద్యాన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని, శాశ్వతంగా కరువు నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఫార్మర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,జిల్లాకు 10 వేల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. పంట రుణాలు మాఫీ చేయాలన్నారు. జిల్లాలో రైతులకు రూ.5300 కోట్లు అప్పులు ఉన్నాయని వాటిని మాఫీ చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అందించే పిఎం కిసాన్ పథకం కింద పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలన్నారు. ప్రత్యేక ప్యాకేజీ అందించి జిల్లా రైతులను ఆదుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఇతర రైతులు మాట్లాడుతూ, వ్యవసాయానికి ఉపాధి పనులు అనుసంధానం చేయించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర కరువు బృందం సభ్యులు రైతుల నుంచి పలు విజ్ఞాపన పత్రాలను స్వీకరించారు. అనంతరం రాప్తాడు మండలంలోని రాప్తాడు గ్రామంలో క్షేత్రస్థాయిలో కరువు పరిస్థితులను తెలుసుకునేందుకు కేంద్ర బృందం తరలి వెళ్ళింది.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఉమామహేశ్వరమ్మ, ఆర్డీవో కేశవనాయుడు, గ్రామ సర్పంచ్ త్రిలోక్ నాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, సిపిఓ అశోక్ కుమార్, ఉద్యాన శాఖ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి,ఏడీఏ రవికుమార్, ఏవో శశికళ,అనంత రూరల్ తహశీల్దార్ మోహన్ కుమార్,వ్యవసాయ, అనుబంధశాఖల అధికారులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.










# కుటుంబ వ్యవస్థ వివాహ వ్యవస్థ ఎంతో ఘనమైనది







**దెందులూరు జనవరి 8 నవభూమి** రాను రాను కుటుంబ వ్యవస్థ వివాహ వ్యవస్థ బలహీన పడుతున్నాయాని రెండు కుటుంబాలను రెండు మనసులను ఒకటి చేసే వివాహ వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రముఖ దైవజనులు పాస్టర్ సరిపల్లి సుధాకర్ బాబు. సుజాత దంపతుల కుమారుడు సరిపల్లి సుజరాజ్ పాల్. కొవ్వలి గ్రామానికి చెందిన ప్రముఖ దైవజనులు రక్షణ సైన్యం సాల్వేషన్ ఆర్మీ కోర్ ఆఫీసర్ సుబ్బారావు ల కుమార్తె గ్రేసి ఏంజెల్ యువ జంట ఇవాళ వార్షికోత్సవన్ని నిర్వహించారు. బుధవారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని గౌడ వీధిలో ప్రార్థన మందిరంలో యువ జంటలు సరిపల్లి సుజిరాజ్ పాల్ గ్రేసీ ఏంజెల్ వివాహ మొదటి వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేసి యానివర్స్ డే నిర్వహించారు. సంగస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మాస్కులు ధరించండి

## మెడికల్ షాప్ అధినేత సూరిబాబు వెల్లడి



**దెందులూరు జనవరి 8 నవభూమి** కరోనా విపత్తు నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న నేపథ్యంలో మళ్లీ హెచ్.ఎం పి వైరస్ బారిన పడకుండా ప్రతి ఒక్కరూ మంచి పౌష్టికాహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ చేతులను రెండు గంటలకు ఒకసారి శుభ్రం చేసుకుంటూ మాస్కులు ధరించాలని దెందులూరు నియోజవర్గం పెదవేగి మండలం లక్ష్మీపురం శివారు దిబ్బ గూడెం గ్రామంలోని విజయలక్ష్మి మెడికల్ షాప్ అధినేత తాతా సూరిబాబు వెల్లడించారు. ప్రాణం ఎంతో విలువందని ఎక్కువ మందితో కలిసేటప్పుడు సంస్కారవంతంగా సంప్రదాయవంతంగా నమస్కారం మాత్రమే పెట్టాలని చేతులు నిత్యం కడుగుతూ మాస్కులు ధరిస్తూ భౌతిక ద్వారాన్ని పాటిస్తూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. తమ మెడికల్ షాపులో నాణ్యమైన మందులను తక్కువ ధరకే అందించడం జరుగుతుందని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తాతా సూరిబాబు సూచించారు



# కూరగాయల మార్కెట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన





**బాపట్ల – నవభుమి :** బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని నందమూరి తారక రామారావు కూరగాయల మార్కెట్‌ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు,మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డితో కలిసి పరిశీలించారు.మార్కెట్ భవన సముదాయమును దాటి బయట అక్రమంగా నిర్మించిన పందిరిని,ఇతర ఆక్రమణలను తొలగింపజేశారు.రైతు బజార్ బయట,మార్కెట్ పరిసరాల బయట రోడ్లపై వ్యాపార విక్రయాలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు.బాపట్ల రైతు బజార్ నిరుపయోగంగా ఉండటానికి లేదని ప్రతి రైతు,రైతు బజార్‌లోనే అమ్ముకోవాలని ఆ దిశగా అధికారులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మరాజు ఆదేశాలు జారీ చేశారు.హెూల్ సేల్ వ్యాపారస్తులకు జి.బి.సి రోడ్డు విలియంబుత్ కాలేజ్ దగ్గరలోని ప్రభుత్వ స్థలమును ఎమ్మెల్యే పరిశీలించి దానిని చదును అందుబాటులో ఉంచాలని కమిషనర్‌ని ఆదేశించారు. మార్కెట్‌కు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూస్తామని స్వయంగా నేనే ప్రతి రోజు వస్తానని ఎమ్మెల్యే అన్నారు.అనంతరం జి.బి.సి రోడ్డులోని డ్రైనేజీని పరిశీలించి డ్రైనేజీ నీరు రోడ్డుపై నిలిచి ఉండడాన్ని గురించి సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన నీరు నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్‌కి సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి యస్.మల్లికార్జున రావు,మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ డి.ప్రసాద్,రెవిన్యూ ఇన్స్పెక్టర్లు శివరామకృష్ణ, షేక్ ఇమామ్,శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు,పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే చంద్రబాబు ఆశయం



**అనంతపురం జనవరి 08 నవభూమి** రాష్ట్రంలో వ్యవసాయాన్ని రైతులకు లాభసాటిగా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక విధానాలతో రైతులకు పంట వ్యయాన్ని తగ్గించి అధిక ఆదాయాన్ని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర వ్యవసాయ అధికారులకు సూచించారు. జిల్లా పరిషత్ లో బుధవారం వ్యవసాయం రంగంపై జిల్లా స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు ,ప్రజా ప్రతినిధులకు పలు సూచనలు సలహాలు చేశారు. సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గంలో వ్యవసాయ అధికారులు ప్రభుత్వం రైతులకు సబ్సిడీ తో అందజేస్తున్న వ్యవసాయ పరికరాలు డ్రిప్పు, స్ప్రింకర్లు , పంట విత్తనాలు ఎరువులు ఇతర వాటిపై అవగాహన కల్పించడంతో క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రైతులకు కనీసం డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను అందించకపోవడంతో చాలామంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడిన విషయాన్ని గుర్తు చేశారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలో పుట్టపర్తి నియోజకవర్గంలో సుమారు 3500 మంది రైతులకు డ్రిప్పు ,స్ప్రింకర్లను అందించిన విషయాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఖరీఫ్, రబీ సీజన్లో వేరుశనగ విత్తనకాయలతో పాటు కందులు ,పెసలు,ఉలువలు, శెనగలు, వంటి ప్రత్యామ్నాయ విత్తనాలను రైతులకు అందించామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయాన్ని రైతులకు పండుగ చేయాలనే ఆలోచనతో పంట పెట్టుబడులు తగ్గించేందుకు డ్రోన్ తో పంటకు మందు పిచికారి చేసే విధానాన్ని అమలులోకి వచ్చారని తెలిపారు. భవిష్యత్తులో ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అసెంబ్లీలో కూటమి ప్రభుత్వాన్ని తాను కోరినట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతులకు మేలు జరిగే విధంగా అధిక ఆదాయాన్ని అందించే పంటల సాగు పై రైతులు దృష్టి సాధించేలా వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారులు క్షేత్రస్థాయిలో తగిన పరిశోధనలు జరపాలని కోరారు . భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ డ్రోన్ హబ్ గా మారి వ్యవసాయ రంగంలో నూతన విప్లవాత్మక మార్పులకు నాంది పలకనుందని సూచించారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో వ్యవసాయ,ఉద్యానవన, సెరికల్చర్ రంగాలలో అమలు చేస్తున్న పథకాలు ,రైతులకు అందజేస్తున్న సబ్సిడీ ,వ్యవసాయ పరికరాలు,ఇతర వివరాలను మరియు రైతులు సాగుచేసిన పంట దిగుబడి, మార్కెట్ వంటి వాటిపై అధికారుల సలహాలతో పాటు ప్రభుత్వ సబ్సిడీ రాయితీలు, పంటల బీమా ప్రీమియం వంటి వివరాలను రైతులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేసేలా గ్రామ సచివాలయాలు వారిగా నెలకొల్పిన రైతు సేవ కేంద్రాల్లో అధికారుల ఆధ్వర్యంలో రైతులు ,స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ఒక యాప్ ను తయారుచేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికార యంత్రంగానికి సూచించారు. ప్రస్తుతం ఈ ఖరీఫ్లో రైతులు పండించిన కంది తో పాటు ఇతర ప్రత్యామ్నుయ పంట ధాన్యం కొనుగోలు, ప్రభుత్వం ప్రస్తుతం అందిస్తున్న గిట్టుబాటు ధరలు, గత వైసిపి ప్రభుత్వంలో రైతులకు అందించిన గిట్టుబాటు ధరలను పోల్చి రైతులకు పూర్తిగా తెలియజేయాల్సిన ఆవశ్యకత వ్యవసాయ అధికారులపై ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతులు నష్టపోకుండా వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి పర్యటనలు చేసి పొలంబడి వంటి కార్యక్రమాలను రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వ్యవసాయ స్టాండింగ్ కమిటీ సభ్యులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 24వ పాశురం కార్యక్రమం

**మాడుగుల జనవరి 8 నవభూమి** : మండల కేంద్రం మాడుగులలో శ్రీ వేణు గోపాల స్వామి వారి ఆలయం లో వికాస్ పరంగా ఆధ్వర్యం లో 24 వ పాశురం కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వ హించారు.ఈ సందర్భంగా తిరుప్పావై , విష్ణు సహస్ర నామ పారాయణం తదితర పూజా కార్యక్రమాలు పాటించారు.అనంతరం హారతులు చేత పట్టి 24 వ పాశురం పటించారు.అలాగే స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం లో కూడా మహిళలు 24 వ పాశురం పటించి,అనంతరం భక్తి శ్రద్ధలతో అమ్మవారికి హారతులు చేపట్టారు.



# కార్యకర్తల సభ్యత్వం కోసం లక్ష రూపాయలు విరాళం

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు నగదును అందజేసిన లక్ష్మీనారాయణ రెడ్డి



**అనంతపురం జనవరి 08 నవభూమి** రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, పేరూరు గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు, పేరూరు ప్రాజెక్ట్ సాగునీటి సంఘం అధ్యక్షులు కురుబ లక్ష్మీనారాయణ రెడ్డి (అప్పిరెడ్డి) నిరుపేద తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సభ్యత్వం కోసం ఒక లక్ష రూపాయల విరాళాన్ని, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్, రామగిరి మండలం నాయకుల సమక్షంలో, వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ కి అందజేశారు. లక్ష్మీనారాయణ రెడ్డి కార్యకర్తల సభ్యత్వం కోసం లక్షల రూపాయల నగదును అందజేయడం పట్ల ఆయనను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పరిటాల శ్రీరామ్ అభినందించారు. కార్యకర్తల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగయ్య, పరంధం యాదవ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోసిగిలో ఘనంగా మారెమ్మ దేవర పండుగ వేడుకలు

**కోసిగి ,జనవరి ,8 (నవభూమి)** మండల కేంద్రమైన కోసిగిలోని సిద్ధప్పపాళ్యం నడిమి పాళ్యం కడేపాళ్యం వీధులలోవెలసిన శ్రీ మారెమ్మ అవ్వ వారి దేవర పండుగ వేడుకలు బుధవారం నాడు ఘనంగా జరిగాయి .ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే శ్రీమారెమ్మ దేవర వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మంగళవారం అర్ధరాత్రి నుండి ప్రారంభమైన శ్రీ మారెమ్మ దేవర వేడుకలు అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి ఊరేగింపుతో అశేష ప్రజల మధ్య తీసుకొని వచ్చి ఆయా మారెమ్మ దేవాలయంలో ప్రతిష్టించడం జరిగింది. అనంతరం అమ్మవార్లకు కోసిగి దొరల వంశస్థులు మురళి దొర, శ్రీనివాసు దొర, సుందర్ రాజ్ దొర లు ఆనవాయితీ ప్రకారం పూర్ణకుంభంతో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సిద్ధప్పపాళ్యంలోనూ కడేపాళ్యం లోనూ నడిమి పాళ్యం లో ఆయా మేటి గౌళ్ళు భారీ ఎత్తున ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే మారెమ్మ దేవర వేడుకలతో పెద్ద ఎత్తున సందడి కోసిగిలో ఏర్పడింది కాగా దేవర వేడుకల్లో మంత్రాలయం నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డిఆయన సోదరుడు రామకృష్ణారెడ్డి స్థానిక టిడిపి నాయకులు మరియు వైసీపీ నాయకులు ప్రదీప్ రెడ్డి ,మురళి రెడ్డి ,లు పాల్గొని మారెమ్మ అవ్వను దర్శించుకున్నారు . ఈ దేవరపండుగ వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిఐ మంజునాథ్ ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్రమోహన్ భారీ బందోబస్తు నిర్వహించారు.



# అట్టహాసంగా రావినూతలలో క్రికెట్ పోటీలు

## ఏపీ టూరిజం అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ






**బాపట్ల – నవభుమి :** రావినూతల క్రీడా,సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 34వ అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రముఖ సినీనటుడు ఎర్ర రఘుబాబు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి అంతర్జాతీయ స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం ఎంతో గర్వకారణం,ఇటువంటి ఉన్నత సాంప్రదాయం కలిగిన గ్రామంలో జన్మించడం మా అదృష్టం అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాలకు దీటుగా స్టేడియం నిర్మించిన రావినూతల క్రీడా సంఘం అధ్యక్షులు కారసాల నాగేశ్వరరావు (బాబు) కృషి అభినందనీయం అని కొనియాడారు. ప్రేక్షకుల కోసం గ్యాలరీలలో అత్యాధునిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలని డాక్టర్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని సింగరకొండ,సంతనూతలపాడు ప్రాంతాలతో పాటు మల్లవరం డ్యామ్‌ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని,దీనికి స్థానిక ఎమ్మెల్యే,మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో తగిన నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో భ్రమరా వెంచర్స్ అధినేత గళ్ళ రామచంద్ర రావు,ఆంధ్ర బ్యాట్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ కార్యదర్శి కరణం పున్నయ్య చౌదరి,సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరావు, గ్రామ ప్రజలు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలను కొత్త తరాలకు తెలిజేసేందుకు సంక్రాతి సంబరాలు

## నిర్వహిస్తున్నాం - లంక రమేష్



**హనుమాన్ జంక్షన్–నవభూమి:** గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు, కళలను కొత్త తరాలకు తెలిజేసేందుకు సంక్రాతి సంబరాలు నిర్వహిస్తున్నామని మమతలపందిరి సేవా సమితి అధ్యక్షులు లంక రమేష్ అన్నారు. భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖా నెహ్రూ యువ కేంద్ర కృష్ణా జిల్లా మరియు మమతలపందిరి సేవా సమితి సంయుక్త అద్వర్యంలో యువజన వారోత్సవాల్లో భాగంగా ఈనెల తొమ్మిదవ తారీఖున వీరవల్లి గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ దగ్గర సంక్రాతి సంబరాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ఉదయం 8 గం లకు నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతాయని, ముగ్గుల పోటీలు వంటి వివిధ రకాలైన ఆటల పోటీలు, అలాగే మమతల పందిరి అద్వర్యంలో గత సంవత్సరం సీమంతం జరుపుకున్న మహిళల చిన్నారులకు భోగిపళ్లు కార్యక్రమాలు, మమతల పందిరి సేవా సమితి కుట్టు శిక్షణలో ఉన్న మహిళలు స్టిచ్చింగ్ చేసిన వస్త్రాల ప్రదర్శన జరుగుతాయని అని లంక రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు ఆహ్వానితులే అని, అందరు పాల్గొని జయప్రదం చేయాలని, ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఫోన్ నెంబర్ 95815 11257 కి సంప్రదించవలసినదిగా ఆయన కోరారు.

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు గడువు రెండు రోజులే



**ఎర్రగొండపాలెం** నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులకు. బూత్ కమిటీ. బూతు క్లస్టర్.గా పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ సభ్యత్వపు నమోదు కార్యక్రమం రెండు రోజులే ఉన్నందున ప్రతి గ్రామము నుండి మండల స్థాయిలో ఉన్న కార్యకర్తలకు వంద రూపాయలు రుసుము చెల్లించి 5 లక్షల రూపాయలు బీమా సౌకర్యము కల్పించుచున్న తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందేలా తెలియజేయండి .అని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరు ఎరిక్షన్ బాబు ప్రకటనలో తెలిపారు

# చౌటుపల్లి రైతులఆవేదన గుర్తించండి



**పుల్లలచెరువు –నవభూమి :** మండలం చౌటపల్లి రెవిన్యూ గ్రామంలో గల భూములను ఇనాం భూములుగా రికార్డులలో తప్పుగా నమోదు చేశారని చౌటుపల్లి రైతులకు బుధవారం గ్రామ సచివాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆవేదన వ్యక్తం చేశారు ఈ భూములు 1952 కు ముందు ఇనాముగా ఉండేవని వాటిని అప్పటి అధికారులు విచారణ చేసి ఇనాం తొలగించి 1972లో రైతు వారి పట్టా భూములుగా రికార్డులో చేర్చి రైతులకు పట్టాలు, పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వడం జరిగింది అయితే దీనికి సంబంధించి ఇటీవల జరిగిన భూమి రి సర్వేలో భాగంగా రెవెన్యూ అధికారులు మరలా ఇనాం అని తప్పుగా నమోదు చేయడం జరిగింది. దీనివలన చౌటపల్లి రైతులు ఈ భూములకు సంబంధించి క్రయ విక్రయాలు జరుపుకొనుటకు రిజిస్ట్రేషన్లు చేసుకొనుటకు ఇబ్బందులు పడుతున్నారు సంబంధిత అధికారులు ఈ సమస్యను గుర్తించి ఇనాం అనే పదమును రికార్డులలో నుండి తొలగించి రైతు వారి పట్టా భూములుగా నమోదు చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేయుచున్నారు,

# మోద కొండమ్మ అమ్మవారికి మైక్ సెట్ ను విరాళంగా అందజేసిన భక్తులు

**మాడుగుల జనవరి 8 నవభూమి** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ మోద కొండమ్మ అమ్మవారి భక్తి గీతాలు , కీర్తనలు వంటివి గ్రామ పుర ప్రజలు , భక్తులు ప్రతి రోజూ వినటానికి గ్రామానికి చెందిన భక్తులు అమ్మవారి ఆలయా నికి మైక్ సెట్ ను విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన జల్లి హరి ప్రసాద్ (ఆర్ఎంపీ డాక్టర్) , మింటా వెంకట రమణ , శీరా పెంటారావు , ఖాతా చిరంజీవి తదితరులు కలిసి 30 వేల రూపాయల తో అమ్మవారికి మైక్ సెట్ ను ఆలయ కమిటీ చైర్మన్ , గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవ రావు కి అందజేశారు. ఈ సందర్భంగా వారిని ఆలయ కమిటీ చైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమం లో పడాల అప్పల నాయుడు , రాపర్తి సూర్య నారాయణ , జొన్నపల్లి నాగరాజు , గెంజి రాజేష్ కుమార్ , గొల్లవిల్లి కృష్ణ , కొనా అప్పల నాయుడు , ముమ్మిన రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.



# ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు జాతీయ అధ్యక్షులు

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీ కె శ్రీనివాస రెడ్డిని సన్మానిస్తున్న ఏపీయూడబ్ల్యూజే దెందులూరు నియోజవర్గ అధ్యక్షుడు వంశీ కుమార్







**దెందులూరు జనవరి 8 నవభూమి** ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నూతన అధ్యక్షులు శ్రీ ఐ వి సుబ్బారావు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం విజయవాడలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఐజేయు జాతీయ అధ్యక్షులు కే శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో నూతన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఐ వి సుబ్బారావు ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు కొత్త పల్లి వంశీ కుమార్. సన్మానించారు. సన్మాన సభలో ఐజేయు కౌన్సిల్ సభ్యులు సోమ సుందర్ ఏపీడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్యరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్ రాష్ట్ర కమిటీ నాయకులు ఉన్నారు.

# దేవర పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎంపీ నాగరాజు, ఇంచార్జ్ రాఘవేంద్రారెడ్డిలు

**కోసిగి. జనవరి 8(నవభూమి )** మండల కేంద్రమైన కోసిగి లో అంగరంగా వైభవంగా జరిగిన దేవర పండుగ వేడుకల్లో కర్నూల్ ఎంపీ బస్తి పాటి నాగరాజు, మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి లు ఆయన సోదరులు రఘునాథ్ రెడ్డి రామకృష్ణ రెడ్డి లు పాల్గొని. అమ్మా వారికి ప్రత్యేక పూజలు చేస్తూ సర్వేజనా సుఖీభవంతు అంటూ. అర్చకులుప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవర పండుగ వేడుకలకు విచ్చేసిన ఎంపీ బస్తి పాటి నాగరాజుకు, ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి కి కోసిగి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి పెద్దఎత్తున గజమాలలతో వారిని సన్మానించారు. ఇందులో టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, జ్ఞానేశ్, తోవి రామకృష్ణ, వక్రాని వెంకటేశులు, నర్సారెడ్డి నాడిగేని అయ్యన్న, , తోపాటు పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌కి ఎంపికైన కొవ్వలి హైస్కూల్ బొటాని ఉపాధ్యాయురాలు లావణ్య




**దెందులూరు .జనవరి 8నవభూమి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ మురళీ రిసార్ట్స్ లో జనవరి 7, 8 తారీఖు లలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో టీచర్లు విభాగం లో అత్యంత ప్రతిభ కనబరిచి సౌత్ ఇండియా సైన్స్ ఫేర్ కు దెందులూరు మండలం కోబలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాటని ఉపాధ్యాయురాలుగా చేస్తున్న లావణ్య ఎంపికైంది. ఈమె ఈనెల 20 నుండి 25 వరకు పుదుచ్చేరి లో జరిగే సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ కి వెళ్లి అక్కడ సైన్స్ ఫెయిర్ లో కల్యాణి. పాల్గొనున్నారు

# నేడు బాపట్ల జిల్లాకు కేంద్ర బృందం రాక

## జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల – నవభూమి :** దేశస్థాయిలో ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి అనే నినాదంతో బాపట్ల జిల్లా చీరాల సిల్క్ శారీస్ ఉప్పాడ వస్త్రాలను ఎంపిక చేయడానికి కేంద్ర బృందం ఈనెల9వ తేదిన జిల్లాకు వస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి చెప్పారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి బృందం పర్యటన వివరాలను చేనేత జౌళి శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చీరాల సిల్క్ శారీస్‌ను ఉప్పాడ జాతీయ స్థాయిలో అవార్డుకు ఎంపిక చేయడానికి కేంద్ర బృందం ఇద్దరు సభ్యులు నేడు జిల్లాలో పర్యటించనున్నారన్నారు. కేంద్ర బృందం సభ్యులు ఇష్ దీప్, డ్రా. దివ్యా విజయవాడ నుండి బయలుదేరి బాపట్ల జిల్లా కేంద్రానికి ఉదయం 10 గంటలకు చేరుకుంటారన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని వి.సి హాల్‌లో చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసిన ప్రదర్శనను పరిశీలిస్తారన్నారు. ఉదయం 11:30 గంటలకు చీరాల మండలం ఈపూరు గ్రామంలో సమత శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తారన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు దేశాయిపేట గ్రామంలోని డయింగ్ యూనిట్‌ను పరిశీలిస్తారన్నారు. మధ్యాహ్నం 1గంటకు జాంద్రపేటలోని చేనేత కార్మికులకు గృహాలకు వెళ్లి పరిశీలిస్తారరన్నారు. సాయంత్రం 3.30 గంటలకు గౌతమ్ హ్యాండ్లూమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను వారు పరిశీలిస్తారరన్నారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ ను సందర్శిస్తారని ఆయన చెప్పారు. ఈసమావేశంలో చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ కె.కన్నాబాబు, రీజనల్ జాయింట్ డైరెక్టర్ భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



# మెప్మా ఆధ్వర్యంలో సంక్రాతి ముగ్గుల పోటీలు



**బాపట్ల – నవభూమి :** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాతి ముగ్గుల పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించమని మునిసిపల్ కమిషనర్ జిరఘునాథ రెడ్డి తెలిపారు. పట్టణంలోని డ్వాక్రా మహిళలు ఉల్లాసంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారని తెలిపారు. మునిసిపల్ కమిషనర్ పరిశీలించి పోటీలను పాల్గొన్న మహిళలను అభినందించి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ పి.లక్ష్మయ్య, మునిసిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, మెప్మా సీఎం ఎం.నర్రా సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల – నవభుమి :** ఎం.ఆర్.ఓ ఆఫీస్ దగ్గర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ స్టోరేజ్ సెంటర్‌ను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు ప్రారంభోత్సవం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో బ్లడ్ కోసం గుంటూరు వరకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా మన జిల్లా హెడ్ క్వార్టర్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, బాపట్ల రెడ్ క్రాస్ యూనిట్ ప్రెసిడెంట్ నారాయణ భట్టు, పోలీసు రావు, సి. హెచ్. ముగల్లేశ్వరావు, బుర్లె రామసుబ్బారావు, మల్లెల వేణు పాల్గొన్నారు.

# ప్రధాని మంత్రి సభకు తరలివెళ్లిన కూటమి నాయకులు కార్యకర్తలు

**మాడుగుల జనవరి 8 నవభూమి** : మండలం నుంచి పెద్ద కూటమి నాయకులు కార్యకర్తలు విశాఖ లో జరిగే ప్రధాన మంత్రి బహిరంగ సభ కు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. మండలం నుంచి మొత్తం 25 బస్సుల్లో తరలి వెళ్లారు. మాడుగుల గ్రామం నుంచి మొత్తం 4 బస్సుల్లో తరలి వెళ్లారు. ఈ బస్సులను మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు ప్రారంభించారు.

